

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 30, మే 2025 పేజీలు - 8


## పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ తేసజ్‌నంద్‌లాల్ పవార్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13 వరకు ప్రతిరోజు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహిస్తామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) సూర్యాపేట నందు 220 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కోదాడ నందు 220 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. తహశీల్దార్లు పరీక్షలు జరిగే ప్రాంతాలలో బియన్‌యస్‌యస్ సెక్షన్ 163 విధించాలని, పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని సూచించారు. పదో తరగతి సప్లమెంటరీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పులు దొర్లకుండా నిర్వహించాలని, మాల్ ప్రాక్టీస్ లాంటి సంఘటనలకి అవకాశం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు మంచిగా చదువుకొని పరీక్షలకి హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు.

## స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారికి కర్పూర మంగళహారతులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవ మైన స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం. స్వామివారికి జరిపే అన్న కూటోత్స వాన్నే తిరుప్పావడ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని, లడ్డు, వడ, తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. వేదమంత్రోచ్చారణలతో అర్చించి కర్పూరమంగళ హారతులు సమర్పించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం మండలంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలం, కొట్టాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. మండలంలో పైలెట్ గ్రామమైన కొట్టాల గ్రామానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 55 ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 18 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్లు పూర్తయినట్లు అధికారులు గుర్తించారు. ఇందులో 10 మందికి బేస్మెంట్ ల బిల్లులు కూడా చెల్లింపులు చేసినట్లు గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారు దివ్యాంగుడు మేదరి రాములతో మాట్లాడారు. 10 సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం తనను పట్టించుకోలేదని గుడిసెలో ఉన్నానని ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు రావడంతో తనకు సొంతింటి కల నెరవేరిందని జిల్లా కలెక్టర్‌కు వివరించి సంతోషం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఆర్భాటాలకు వెళ్లి నిర్దేశించిన కొలతల కంటే ఎక్కువగా ఇంటి నిర్మాణం చేపట్టినట్లయితే నిర్మాణ వ్యయం పెరిగిపోతుందని ప్రభుత్వం నిర్దేశించిన విధంగానే ఇండ్లు నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు లబ్ధిదారులు గృహప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవిత కేంద్రాన్ని తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో చేపట్టిన నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు.



రైలింగ్, ర్యాంపు, టాయిలెట్స్, ఆక్టివిటీ రూమ్ అన్నింటిని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. స్కూల్ ప్రాంగణంలో శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేసేందుకు ప్రతిపాదనలను పంపించాలని తహసిల్దార్ శ్రీనువాసులుని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఇన్చార్జ్ ఆర్డిఓ రమణారెడ్డి, ఎంపీడీవో జి.మునయ్య, ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాసులు, ఎంపీవో రవికుమార్, కొట్టాల గ్రామ సెక్రటరీ, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య, లెంకలపల్లి ఎంపీటీసీ ఎర్పుల శ్రీశైలం, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘీక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకే కార్డన్ సెర్చ్

### – జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవర్





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః అసాంఘీక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. పట్టణంలోని ప్రకాష్‌నగర్‌లో గురువారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డియస్పీ రాజశేఖర్‌రాజు ఆధ్వర్యంలో 300 మంది పోలీస్ సిబ్బంది 30 బృందాలుగా ఏర్పడి ప్రకాష్‌నగర్‌లో జల్లెడ పట్టారు. తొలుత పోలీసులు కాలనీని అష్టదిగ్బంధం చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. కాలనీవాసులు, అద్దెకు ఉంటున్న వ్యక్తుల వివరాలు, ఆధార్‌కార్డులను పరిశీలించారు. వాహనాల పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి ధ్రువపత్రాలు లేని 98 బైకులు, 16 ఆటోలు, 3 సార్లు, ఒక ట్రాక్టర్, 220 మద్యం బాటి ళ్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవర్ పరిశీలించి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత గంజాయి, మద్యం,గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పోలీస్ వారి వద్ద ఉన్న ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా అనుమానితులను,నేరస్తులను గుర్తించామని తెలిపారు. 50 మందికి పైగా గంజాయి టెస్ట్ నిర్వహించగా అందులో 8 మంది గంజాయి సేవించినట్లు టెస్ట్‌లో రిపోర్టు రావడం జరిగిందన్నారు. వీరు ఎక్కడ నుండి గంజాయి కొనుగోలు చేసి సేవించారో అనే దానిపై విచారణ జరుపుతున్నామని తెలిపారు. కాలనీలో,ఇంటి ప్రదేశాలలో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు. కార్డెన్ సెర్చ్‌లో డియస్పీతో పాటు ఐదుగురు సిఐలు, 10 మంది ఎస్ఐలు, 280 మంది కానిస్టేబుల్స్ పాల్గొన్నట్లు ఎస్పీ తెలిపారు.

## వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

### పోలీసు తనిఖీలు ప్రజల రక్షణ కోసం..

### జరిమానాలు శిక్ష కాదు,

### రోడ్డు భద్రత నియమాలు పాటించడం కోసమే

### జిల్లా ఎస్పీ నరసింహ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రజల రక్షణ, భద్రత కోసమే జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ కె.నరసింహ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు ప్రయాణ సమయంలో వాహనదారులు రహదారి భద్రత జాగ్రత్తలు పాటించాలని ముందస్తు జాగ్రత్తల వల్ల రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యాన్ని చేరుతారని పేర్కొన్నారు. నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తూ జరిమానా విధిస్తున్నామని, ఈ జరిమానా అనేది మార్పు కోసమే అని వివరించారు. ఒకరి తప్పు, నిర్లక్ష్యం వల్ల మరొకరు రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడుతున్నారు, కావున ప్రతి ఒక్కరూ రోడ్లపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ఐదు నెలల కాలంలో నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న 1,25,000 వాహనాలపై జరిమానా విధించాము, మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 6500 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. అదేవిధంగా పలు మిగతా 3లో

# అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం





వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బొడ్డు సులోచన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంతిమయాత్రలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఆమెకు పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి మనోస్థైర్యాన్ని, ధైర్యాన్ని ఆమె కుటుంబానికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఆ కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట శ్రీ మత్స్యగిరిగుట్ట ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి గరిసె రవి బద్దం సంజీవరెడ్డి బత్తిని లింగయ్య వెల్వర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు ఇక్కుర్తి స్వామి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది : సిపిఎం






వలిగొండ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మరింత ప్రతిభను కనబరిచి మంచి ఫలితాలను సాధించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో మే డే ముగింపు ఉత్సవా లలో భాగంగా రేకల లక్ష్మమ్మ రామయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు రేకల లక్ష్మీ నారాయణ సహకారంతో టేకుల సోమారం ఉన్నత పాఠశాలలో 2024 సంవత్స రానికి చెందిన అత్యధిక మార్కులు పొందిన పదవ తరగతి మొదటి, ద్వితీయ, తృతీయ విద్యార్థులకు నగదు బహుమతి తో పాటు 2025 సంవత్సరానికి చెందిన మొదటి ద్వితీయ తృతీయ విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అనేకమంది పేద బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మంచి ఉత్తీర్ణతను సాధిస్తున్నారని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత విద్యార్థులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు మొత్తం సమాజంపై ఉందన్నారు ప్రభుత్వాలు ఇప్పుడి ముబ్బడిగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలకు అనుమతులు ఇస్తూ లక్షల రూపాయలు తల్లిదండ్రుల నుంచి దోపిడీ చేస్తున్నారని దీంతో పాఠశాలలు విద్యార్థులు లేక మూసివేతకు గురవుతున్నాయని ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాలను కాపాడేందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ప్రతి సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆర్థిక సహకారాన్ని ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రేఖల లక్ష్మీనారాయణ సేవలు అభినందనీయమని ఇదే ఆలోచనలతో ప్రతి పాఠశాలలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో దాత రేఖల లక్ష్మీనారాయణ, స్కూల్ టీచర్లు రమాదేవి అలీ షరీఫ్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి, దుబ్బ లింగం, సిపిఎం శాఖ కార్యదర్శి చేగురి నగేష్, నాయకులు పల్సం లింగం, దేశపాక రవి, నరసింహ ప్రవీణ్, నారగోని శంకర్, ఎండి.రఫిక్, చేగురి గోపాల్, తండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజన్‌కి ఎరువుల కొరత రాకుండా చూసుకోవాలి



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలంలోని అన్ని సహకార సంఘాల సిఈఓలు, సిబ్బందితో మండల వ్యవసాయ అధికారి బి.రాజు, మునగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది. వ్యవసాయ అధికారి రాజు మాట్లాడుతూ ఈ సీజన్‌కి యూరియా మరియు ఇతర ఎరువుల కొరత రాకుండా ముందస్తుగా మార్కఫెడ్‌కి నగదు జమచేసి, ఎరువులు తెప్పించాలని, స్టాక్ రిజిస్టర్‌లు, బిల్ బుక్‌లు, ఈ-పోస్ మెషిన్‌ల ద్వారా యూరియా అమ్మాలని, రైతులకు సరిపడు యూరియా ముందుగానే తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవసరం అయితే ఇంకా కొన్ని గోడౌన్‌లు ఏర్పాటు చేసుకొని, ఎక్కడి రైతులకు అక్కడే పంపిణీ చేయాలని ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల సిఈఓలు, బసవయ్య, శ్రీనివాసరావ్, ప్రవీణ్, సుధాకర్‌లు సిబ్బంది గణేష్, గోపి, ఎల్లయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందజేసి, విద్యార్థుల సంఖ్య పెంచాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, విద్యార్థుల సంఖ్యను పెంచి, బడిబాట బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో భరోసా కల్పించాలని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడం కోసం జూన్ 6వ తేదీ నుండి జరిపే ప్రొ. జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమం లో బాగంగా సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి చేపట్టిన విభిన్న కార్యక్రమాల వల్ల ఈ సంవత్సరం 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించినట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపినట్లు అన్నారు. ఫలితాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డిజిటల్ విద్యా బోధన, సుశిక్షితులైన ఉపాధ్యాయులు, మధ్యాహ్న సన్న బియ్యం భోజన పథకం కల్పిస్తున్న వసతులను సమాజానికి వివరించే ప్రయత్నం చేయాలని అన్నారు. జూన్6 న జరిగే గ్రామ సభను ప్రతి ఆవాస ప్రాంతంలోని వారందరికీ సమాచారం అందించి భాగస్వాములను చేయాలని కోరారు. బడి బాటలో భాగంగా నిర్వహించే అన్ని రోజు వారీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 7 నుండి 10 వరకు ఇంటింటి ప్రచారం, అంగన్వాడీ కేంద్రాల సందర్శన, బడి బయటి పిల్లల గుర్తింపు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు, నమోదు పత్రాల పంపిణీ, జూన్11 పాఠశాలకు సంబంధించిన అన్ని వర్గాలతో సమావేశం నిర్వహించి చర్చిండం, జూన్12:స్వాగత దినోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల దినోత్సవం, తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం, జూన్13:సామూహిక అక్షరాభ్యాసం, బాల సభ నిర్వహణ, జూన్16: ఎఫ్.ఎల్.ఎన్.రోజు, అభ్యసనాభివృద్ధి కార్యక్రమం, జూన్17:ప్రత్యేక అవసరాల పిల్లల దినోత్సవం, బాలికా విద్యా దినోత్సవం, జూన్18:వన మహోత్సవం, డిజిటల్ విద్యా బోధన దినోత్సవం, జూన్19:ఆట పాటల దినోత్సవం పై కార్యక్రమాలను జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు ఉన్న అధికారులు భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీ.ఈ. ఓ.శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వైద్యశాఖ అధికారి ఎం.మనోహర్, సంక్షేమ అధికారులు నరసింహారావు, యాదయ్య, వసంత కుమారి, సీ.ఎం.ఓ. పెసరు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బీమా 20 లక్షలు అందజేత

### - మృతుడి కుటుంబానికి అందజేసిన నలగొండ రీజియన్ మేనేజర్ శివకృష్ణ బాబు



చిట్యాల, మేజర్‌న్యూస్ : ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి చిన్న మొత్తం భీమా కట్టడంతో, ఆయన కుటుంబానికి ఎస్బిఐ రీజినల్ మేనేజర్ కే శివ కృష్ణబాబు 20 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. చిట్యాల మండలం వట్టిమర్తికి చెందిన పల్లపు వెంకన్న ఎస్‌బిఐలో రూ.1000 ప్రమాద బీమా పాలసీ ని కట్టారు. గత ఏడాది వట్టిమర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. అయన పేరిట భీమా పాలసీ ఉండటంతో రూ.20 లక్షల ప్రమాద భీమా మంజూరైనది. దానికి సంబంధించిన చెక్కును గురువారం చిట్యాల ఎస్బిఐ శాఖలో మృతుడి భార్య ముత్తమ్మ, కుమారుడు మహేష్‌లకు రీజనల్ మేనేజర్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎదో పనిమీద వెళుతుంటామని భీమా పాలసీ లేక ప్రమాద భీమా పాలసీ ని తీసుకున్నట్లయితే ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదం జరిగితే భీమా ఉన్నవారికి ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. దాంతో భీమా కలిగిన వ్యక్తి ప్రమాద భీమా డబ్బులు మంజూరవుతాయన్నారు. రూ.1000 ప్రమాద భీమా కడితే రూ. 20 లక్షల భీమా వర్తిస్తుందని, వెంకన్నకు కూడా మంజూరైనాయని తెలిపారు. పాలసీ తీసుకున్న వెంకన్న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. ఆర్థికంగా వెనుకబడటం తో భీమా సొమ్ము ఎంతగానో ఉపయోగపడిందన్నారు. రూ. 1000తో రూ. 20లక్షలు, రూ. 2000లతో రూ.40 లక్షల భీమా వర్తిస్తుందని చిన్న మొత్తంతో భీమా పాలసీ తీసుకుంటే కుటుంబానికి ధీమా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు భీమా పాలసీని తీసుకోవాలని దాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ బ్యాంకు వినియోదారులకు కూడా ప్రమాద బీమా పాలసీని తీసుకోవాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో చిట్యాల ఎస్బిఐ మేనేజర్ ఎల్ దేవి వరప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, సిబ్బంది మహేందర్, ఆశ, శ్రీనివాస్, ఆకాష్, ప్రవీణ్, శ్రీకాంత్, లక్ష్మి పాల్గొన్నారు.

# నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్‌పి సీఈవో అప్పారావు




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని సోమారం,బూర్గుల తండా,బోడలదిన్నె గ్రామపంచాయతీలలో గల నర్సరీలను గురువారం జడ్‌పి సీఈవో వి.వి అప్పారావు ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీల నిర్వహణపై పంచాయతీ కార్యద ర్శులకు తగు సూచనలు తెలియజేశారు. అనంతరం ఎంపిడివో కార్యాలయంలో ఉపాధి హామీ, సెర్ప్, మండల పరిషత్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, ఏపివో శేఖర్, ఏపిఎం నాగేందర్, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు రమేష్, స్వరూప, పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు సుజాత, రజిత, శోభన్ పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఆవు విద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే తొండ గ్రామానికి చెందిన రైతు బుడిగ పిచ్చయ్య రోజులాగే తనకు ఉన్న రెండు ఆవులను బావి వద్దకు తీసుకవెళ్లాడు. అందులో ఒక ఆవు మేత మేసుకుంటూ అదే గ్రామానికి చెందిన వేల్పుల వెంకటయ్య బావి వద్దకు వెళ్లింది. అక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ తీగలు తగలడంతో ఆవు అక్కడిక్కక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న రైతు బుడిగ పిచ్చయ్య కన్నీరుమున్నీరు అయ్యారు. ఆవు ఖరీదు దాదాపు లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టివేత



మునగాల, మేజర్‌న్యూస్ : గోవులను అక్రమంగా కళేబాయాలకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం మునగాల మండల పరిధిలోని చెరువు స్టేజి వద్ద 65 నెంబర్ జాతీయ రహదారి పై వాహనాలను తనిఖీ చేస్తుండగా కోదాడ నుండి హైదరాబాదుకు వైపుకు వెళుతున్న మహేంద్ర దోస్త్ వాహనాన్ని ఆపి చూడగా అందులో 8 గోవులు పట్టుబడినట్టు తెలిపారు. ఆ పట్టుబడిన గోవులను పోలీస్ స్టేషన్‌కు తరలించి వెటర్నరీ డాక్టర్‌తో చెక్ చేయించి జియాగూడలోని గోశాలకు తరలించినట్లు తెలిపారు. డ్రైవర్ అనిల్‌ని పట్టుకొని విచారించగా కోదాడ పట్టణానికి చెందిన ఫేక్ కాజా మోహినిద్దీన్ గోవులను కొనుగోలు చేసి కళేబరాలకు తరలిస్తున్నట్లు తెలపడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

సూచనలు చేశారు.

**పోలీసు సూచనలు...**

వాహనాలు వేగంగా నడపవద్దు, మద్యం మత్తులో వాహనాలు తోలవద్దు, ఎక్కడపడితే అక్కడ రోడ్లపై వాహనాలు నిలుపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నడుపవద్దు, వాహన పరిమితికి మించి రవాణా చేయవద్దు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి, లైసెన్స్ కలిగి ఉండాలి, హెల్మెట్ ధరించాలి, పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు, మలుపుల వద్ద ఇండికేటర్ ఉపయోగించాలి, వాహనం మంచి కండిషన్‌లో ఉండాలి, అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్‌లు ఉపయోగించవద్దు, ఎక్కువ సేపు డ్రైవింగ్ చేయవద్దు, ఎక్కువ దూరం ప్రయాణిస్తే మార్గ మధ్యలో విశ్రాంతి తీసుకోవాలి, నిద్రావస్థలో డ్రైవింగ్ చేయవద్దు, పై సూచనలు పాటిస్తూ వాహనదారులు వాహనాలను నడుపాలని కోరారు.

# సబ్సిడీలో జీలుగా జనుము విత్తనాలు

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి

చింతపల్లి, మేజర్‌న్యూస్ : పచ్చి రొట్ట, జీలుగ, జనుము విత్తనాలు చింతపల్లి సొసైటీలో సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయి అని చింతపల్లి మండల వ్యవసాయ అధికారి పీ. శ్రావణ కుమారి అన్నారు. కావలసిన రైతులు పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ జీరాక్స్‌లతో రైతు వేదిక లందు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించవలెను అని అన్నారు. ఖరీఫ్ సీజన్ 2025కి గాను 20 క్వింటాల్సు జీలుగ, 10 క్వింటాల్ జనుము విత్తనాలు వచ్చాయి. వీటికి సంబంధించిన రేట్లు ఈ విధంగా ఉన్నాయి. జీలుగు విత్తనాలు 30 కేజీల బ్యాగు సబ్సిడీ పోను 2137.50, జనుము విత్తనాలు 40 కేజీల బ్యాగు సబ్సిడీ పోను. 2055కి చింతపల్లి పిఎసిఎస్ సొసైటీలో అందుబాటులో ఉన్నాయి.

ఉపాధి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం

# కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## - తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, చట్ట పరిరక్షణ కోసం రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ధర్నాను జయప్రదం చేయాలని కూలీలతో కలిసి కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య పాల్గొని మాట్లాడుతూ సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాల కోసం, రోజు కూలీ ఆరువందల కోసం, చట్టంలో ఉన్న హామీలు అన్ని అమలు చేయాలని, వేతనాలు వారం వారం ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రేపు అనగా 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేసి చట్టాన్ని పరిరక్షించుకోవాలని అంజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కళ్లెం లక్ష్మీ నరసయ్య, వ్యవసాయ కూలీలు బోడ అంజయ్య, గంటెపాక బాలయ్య, పసునాది కిష్టయ్య, బోడ ఉపేంద్ర, గంటపాక అంజమ్మ, పసనాది లక్ష్మి, చిట్యాల యాదమ్మ, పసనాది లావణ్య, సురపంగా రేణుక, వడ్డే ఆగమ్మ, గడ్డం జయమ్మ, పసునాది మనమ్మ, పల్లపు లక్ష్మి, కళ్లెం సోలేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే శ్రీలక్ష్మి తిరుపతమ్మ

# జాతర మహోత్సవాన్ని భక్తులు విజయవంతం చేయాలి

వేములపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని రావులపెంట గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్యస్వామి దేవస్థానం నిర్మించి 15 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేదపండితులు శ్రీవారణాసి ఉదయభాస్కర్‌చే శుక్రవారం అంగరంగవైభవంగా అమ్మవారి 15వ కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు జి.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆవిరెండ్ల వేణు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. జాతర సందర్భంగా అమ్మవారికి బోనాల సమర్పణతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కోలాటం పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 35,116,ద్వితీయ రూ.25,116, తృతీయ 20,116,చతుర్ధ రూ.17,116, పంచమి రూ.15,116,షష్టి రూ.13,116, 7 వ బహుమతి రూ.10,116, 8వ బహుమతి రూ.8,116, 9వ బహుమతి రూ.6,116 లు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి గల మహిళా కోలాట క్రీడాకారులు 9666738900, 9912461744 నెంబర్లను సంప్రదించాలన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : వానాకాలం ప్రారంభం అవుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం మినీ మీటింగ్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం మదలైనందున్న సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకంటే ముందే అన్ని పాఠశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శానిటేషన్ చేయించాలన్నారు. డ్రైనేజీలు వాగులు వంటివి పొంగకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆసుపత్రులలో మలేరియా, డెంగ్యూ, విరేచనాలు, టైఫాయిడ్ వంటి వ్యాధులకు అవసరమైన ఔషధాలు,పరీక్షా కిట్లు,ఇతర సామాగ్రి నిల్వ చేయాలని సూచించారు.అలాగే గ్రామీణ,గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలనీ,అన్ని పాఠశాలలు, కార్యాలయాలు,ప్రభుత్వ భవనాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి వాటిని శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమలు ప్రబలకుండా నీటి నిల్వ ఉంచకుండా తొలగించాలన్నారు. అలాగే సబ్ యూనిట్ ఆఫీసుర్లు అందరు సమయానికి ఫాగింగ్,స్ప్రే లాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. కీటకాల ద్వారా వ్యాపించే వెక్టార్ బోర్న్ డిసీజెస్ ఐన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, జికా వైరస్, ఫైలేరియా, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆశా, ఏఎన్ఎమ్,అంగన్వాడీ కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, స్థానిక సంఘాలు కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు వ్యాధుల నివారణపై ఆరోగ్య విద్య ఇచ్చే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తాగునీటి మూలాల పరిశుభ్రత, క్లోరినేషన్, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో పంచాయితీలు, గ్రామ నీటిపారుదల శాఖలు చురుకుగా వ్యవహరించాలన్నారు. నీటి శాంపిళ్లను పరీక్షించి వాటిలో క్లోరిన్ స్థాయిలు, బ్యాక్టీరియా ఉనికిని నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రజల ఆరోగ్యం మరియు భద్రతకు సంబంధించి వర్షాకాలాన్ని సురక్షితంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రజలందరూ ప్రభుత్వ సూచనలను పాటించి,తమ చుట్టూ పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. యం. మనోహర్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితులకు స్పందించేందుకు జిల్లా 24 గంటల క్విక్ రెస్పాన్స్ టీమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది తెలియచేసారు. ప్రవాహ ప్రాంతాల్లో తగిన హెచ్చరికలు పెట్టాలని సూచించారు. అలాగే జిల్లా కేంద్రం లో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూములు ఏర్పాట్లు చేయడం జరిగింది అని తెలియచేసారు. ఈ సందర్భంగా జిల్లా లోని సంబందిత శాఖలు ఐన మున్సిపాలిటీలు, పంచాయతీలు, విద్యాశాఖ, బీసీ/ఎస్సీ/గిరిజన సంక్షేమ శాఖలు, ఐసిడిఎస్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖలు తమ తమ స్థాయిలో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తో సమన్మయం తో వాటిని అమలు చేయాలని కోరడం జరిగింది. ప్రతి శాఖ వారి సిబ్బంది, విద్యార్థులు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు.సమావేశంలో జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఓ సునంద, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ కరుణాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ రావడం హర్షనీయం



తిరుమలగిరి మేజర్ న్యూస్ ః ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇవ్వడం ఎంతో గర్వకారణమని ఎమ్మార్పీఎస్ నాయకులు జేరుపోతుల శ్రీకాంత్ మాదిగ అన్నారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. రాష్ట్రపతి చేతుల మీదుగా మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు అందుకోవడం పట్ల శ్రీకాంత్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు.

సూర్య



# ముంపు బాధితులు ఎవరు అధైర్య పడవద్దు

- అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుంది
- త్వరలోనే నష్టపరిహారం పూర్తిగా చెల్లిస్తాం
- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ముంపు బాధిత కుటుంబాలు ఎవరు కూడా అధైర్యపడవద్దని, అన్ని రకాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, త్వరలోనే పూర్తిగా నష్టపరిహారం ప్రభుత్వం పూర్తిగా చెల్లిస్తుందని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి రైతులకు సూచించారు. గురువారం భువనగిరి మండలం బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భూమి కలిగి ఉన్న రైతులు అధికారులకు సహకరించాలని కోరారు.తుర్కపల్లి మండలం చోక్లా తండాలో ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్‌కి సంబంధించిన జాబితా పై గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు బాధిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఒక్కో కుటుంబానికి భార్యాభర్త కలిపి ఒక్క ప్యాకేజీ చొప్పున, 18 ఏళ్లు నిండిన అమ్మాయికి ఒక ప్యాకేజీ, 18 సంవత్సరాలు నిండిన అబ్బాయికి ఒక ప్యాకేజీని ఇవ్వనున్నట్లు ఒక్క ప్యాకేజీకి 7 లక్షల 61 వేల రూపాయలతో పాటు ఒక ప్లాటును ఇవ్వనున్నట్లు భరోసానిచ్చారు. ఇట్టి ప్లాట్లను యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామ శివారులోని లప్ప నాయక్ తండ సమీపంలో ఇవ్వనున్నట్లు తెలిపారు. ముంపు బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని, భూములకు, ఇండ్లకు, బోర్లకు, చెట్లకు అన్ని రకాలుగా గుర్తించి నష్టపరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని అధైర్య పడద్దని అన్నారు. నాయకుల మాటలు విని మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, తహసిల్దార్ దేశ నాయక్, ఇరిగేషన్ డిఈ అభిషేక్, మాజీ సర్పంచ్ సరితా రామోజీ నాయక్, నాయకులు రాజారాం నాయక్, తండావాసులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్యక్రమాలను ఇన్చార్జ్ ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని రత్తిపల్లి గ్రామంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాల పనితీరును గురువారం ఇన్చార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు. గ్రామంలో ప్రతి వీధి వీధి తిరుగుతూ చెత్త వేస్తున్న ప్రదేశాలను గుర్తించినారు. మరుగునీరు వీధిలోకి వస్తున్న ప్రదేశాలను గుర్తించి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం జరగాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్ వాటర్ మెన్ శంకరయ్య, గాదే లక్ష్మి, గాదే సైదమ్మ పాల్గొన్నారు.

# పంట మార్పిడి విధానంలో అధిక దిగుబడులు సాధించవచ్చు

పులిపలుపుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగో నరసింహ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : పంట మార్పిడి విధానంలో అధిక దిగుబడులు సాధించవచ్చునని పులిపలుపుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగో నరసింహ గౌడ్ రైతులకు సూచించారు.గురువారం మండలంలోని పులిపల్పుల రైతు వేదికలో పంట మార్పిడి విధానంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటలైన కంది, మొక్కజొన్న, మిరప, పెసర్లు, మినుములు, జొన్న, సజ్జ, వంటి పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట మార్పిడి చేసినట్లయితే భూమి సారవంతం అవుతుంది పెట్టుబడి ఖర్చు తగ్గుతుందనీ తెలిపారు.రైతులు పత్తి విత్తనాలు కొనేముందు తీసుకోవలసిన జాగ్రత్తల పైన రైతులకు అవగాహన కల్పించనారు. ప్రతి రైతు విత్తనాలు కొనేటప్పుడు బిల్లులు కచ్చితంగా తీసుకోవాలని, బిల్లులపై ముద్రించిన వివరాలు విత్తన ప్యాకెట్ పైన ముద్రించినా లేదా చూసుకోవాలని కోరారు.దళారులను నమ్మి మోసపోవద్దని, మంచి వర్షాలు పడిన తర్వాత భూమిలో పదును ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేసుకోవాలని తొందరపడి విత్తనాలు విత్తుకోకూడదన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు రైతు ఆధార్ కార్డు నెంబర్ తో పాటు ఆధార్‌కు లింకు ఉన్న ఫోన్ నెంబర్‌ను వ్యవసాయ విస్తరణ అధికారి వద్దకు తీసుకువచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ సింగం వెంకన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన జాజుల శ్రీనివాస్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన కుంభం దయాకర్ రెడ్డి-వాణి దంపతుల కుమారుడు కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం స్థానిక మండల కేంద్రంలోని స్థానిక పి.ఆర్.ఆర్ గార్డెన్‌లో గురువారం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్, జాజుల ప్రభాకర్, వీరమల్ల కార్తీక్, వీరమల్ల విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని స్మైల్ వెంచర్ హోం వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలలో 90 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. జనగాం జిల్లా కొడకండ్ల గ్రామానికి చెందిన బుర్కా సాయి, మోత్కూర్‌కు చెందిన కోల దినేష్, గుండాల మండలం గంగాపురంకు చెందిన ఆవుల భరత్ విక్రయతలను పట్టుకోగా, బొంతు రాము పరారైనట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 90 గ్రాముల గంజాయితో పాటు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనరీ ఎస్ఐ నోయల్ రాజు, కానిస్టేబుళ్ళు హుస్సేన్, మహేష్, శ్రీనివాస్, ఖదీర్ పాల్గొన్నారు.

# కంటి తుడుపు చర్యగా కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పంటలకు ప్రకటించిన మద్దతు ధరలు కంటి తుడుపు చర్యే తప్ప రైతులకు ఏ మాత్రం ప్రయోజనం లేదని, స్వామినాదన్ కమిటీ సిపారసు మేరకు మద్దతు ధర చట్టం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కేంద్ర ప్రభుత్వాన్ని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రధాన పంటలైన వరి, పత్తి పంటలకు పెంచింది నామమాత్రమే నని, కేంద్ర ప్రభుత్వం వరికి గతం కంటే క్వింటాలుకు కేవలం 69 రూపాయలే పెంచిందని, పంటకు పెట్టిన ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. స్వామినాదన్ కమిషన్ సిపారసుల మేరకు పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం చేస్తామని ప్రధాన మంత్రి గతంలో రైతాంగ పోరాటల సందర్భంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని తుంగలో తొక్కి కేంద్ర పాలకులు వరి పంటకు కేవలం 69 రూపాయలు మాత్రమే పెంచడంతో రైతాంగానికి నిరాశే మిగిల్చిందన్నారు. గిట్టుబాటు ధరలు ఇస్తున్నట్లు రైతాంగాన్ని బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తుందని, ప్రభుత్వ మోసపూరిత ప్రకటనలను రైతాంగం తిప్పి కొట్టాలని, డాక్టర్ స్వామినాదన్ నివేదిక ఇచ్చిన గిట్టుబాటు ధరలకోసం పోరాటాల కోసం సిద్ధం కావాలన్నారు.

# మద్దతు ధర పెంపు పట్ల హర్షం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రైతు సంక్షేమం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 14 వ్యవసాయ పంటలకు కనీసం మద్దతు ధర ప్రకటించడం పట్ల బిజెపి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర రావడానికి కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించడం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయటానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు చాడా మంజుల, జిల్లా కోశాధికారి గుజ్జసోమనర్సయ్య, జిల్లా నాయకులు కొణతం నాగార్జున్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య, కొత్తకొండ ఉషారాణి, కాంబోజు మహేందర్, సజ్జనం మనోహర్, మురారి శెట్టిఅనిల్, ముత్తినేని తిరుమలేష్, తీగల శ్రీధర్ గౌడ్, జక్కు రామచందర్, గంజి రాములు, బిరుదు శ్రీను, గందె ఉపేందర్, కోటి మధు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను చిన్న చూపు చూడరాదు



మునగాల, మేజర్‌న్యూస్ : దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ యాదవ్ గురువారం మండల కేంద్రంలోని ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు 35 కేజీల బియ్యం అంతోదయ కార్డ్ పథకాన్ని ఆనాటి దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారనీ ఈరోజు చాలామంది దివ్యాంగులు అంత్యోదయ కార్డులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ప్రతి దివ్యం గుడికి అంతోదయ కార్డు ఇవ్వాలన్నారు. ప్రతి దివ్యంగుడికి ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వాలని దివ్యాంగుల చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ఉపాధి కోసం చేసుకున్న ప్రతి దివ్యంగుడికి లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,సమాజంలో దివ్యాంగులను చిన్న చూపు చూడరాదని వారు పట్ల గౌరవం మర్యాదలు ఉంచాలని ఆయన అన్నారు.

# దేవాలయ భూముల కౌలు వేలం పాట



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని బరాకత్‌గూడెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములను గురువారం దేవాదాయ శాఖ అధికారులు కౌలు వేలంపాట నిర్వహించారు. దేవాలయానికి చెందిన 25 ఎకరాలను అధికారులు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటకు సుమారు 300 మంది రైతులు పాల్గొనగా ఎనిమిది మంది మాత్రమే డిపాజిట్ కట్టి వేలంలో పాల్గొన్నారు. 19 ఎకరాలు చెందిన భూమిని రావణ పోయిన హుస్సేన్ దక్కించుకోగా, మరో ఆరు ఎకరాల బాడువాను దాసరి సైదులు దక్కించుకున్నాడు. ఈ వేలం పాటలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలంపాట పర్యవేక్షకులు తుమ్మల వెంకట చలపతి, ఆలయ ఈవో సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు, ధర్మకర్తలు ఇనుగుర్తి వీరాచారి, గోవింద రామారావు, తులసి, గుడిపాటి వెంకటరమణ, గ్రామ పెద్దలు, కాలే సామెల్, గడ్డం చంద్రారెడ్డి, ఓరుగంటి రవి, వేనేపల్లి రమేష్ బాబు, నరాల వెంకటేశ్వరరావు, రణబోతు వీరారెడ్డి, రణబోతు రామిరెడ్డి, ఎస్.కె.రంజాన్, మాలు బోనాల కోటేష్, బొంతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాబినెట్ విస్తరణలో మాదిగలకు చోటివ్వాలి



## మోత్కుపల్లి నవీన్

రాజపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోత్కుపల్లి నవీన్ కుమార్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని దళిత జనాభాలో 60 శాతం మాదిగలు ఉన్నారని సమాన ప్రాతినిథ్యం కోసం మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గం అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయాన్ని, సామాజిక స్ఫూర్తి నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు


మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బిక్యతండ గ్రామానికి చెందిన బానోత్ మీటీయా సైదమ్మ దంపతుల కుమారుని బానోత్ మోహన్ వివాహ మహోత్సవంలో కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, బానోతు బాబు రమేష్, బిఖ్య సైదులు, ప్రేమ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.




# చింతపల్లి సాయి సన్నిధిలో 18వ వార్షికోత్సవ పూజలు

## చివరి రోజు పోటెత్తిన భక్తులు

## వైభవంగా స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి సాయి సన్నిధిలో గత మూడు రోజులుగా 18 వ వార్షికోత్సవ ఉత్సవాలు కన్నుల పండుగగా సాయిసన్నిధిలో జరుగుతున్నాయి. గురువారం ఉదయం మహా పూర్ణాహుతి, అనంతరము గో వృషభ కళ్యాణం, మధ్యాహ్నం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. సాయినాధుల వారికి అష్టోత్తర శత కలశాభిషేకం, అవబ్రుద స్నానం, నీరాజనం, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ, మహాదాశీర్వచనము, పండిత సన్మానం, అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంత్రం శ్రీ సాయినాధుల వారి పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. పూజ కార్యక్రమంలో మంచికంటి పావని ధనుంజయ దంపతులు, కొమిశెట్టి వెంకటయ్య దంపతులు, కుంభం పుల్లారెడ్డి దంపతులు, తడకమల్ల శీను దంపతులు, ఊరే కృష్ణయ్య, ఆలయ పూజారులు, వేలాది మంది భక్తులు తదితరులు ఉన్నారు. చివరి రోజు భక్తులు పోటెత్తారు. చింతపల్లి సాయి సన్నిధిలో చింతపల్లి పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కొండ కింద పుష్కరిణి వద్ద భక్తుల ఫోన్లు చోరీ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి గురువారం వికారాబాద్ నుంచి వచ్చిన భక్తుల ఐదు ఫోన్లు చోరీ కి గురయ్యాయి. వికారాబాద్ నుండి స్నేహితులతో కలసి భక్తులు యాదగిరిగుట్టకు చేరుకొని స్వామివారి దర్శనానికి వెళ్లి వచ్చేసరికి కారు అద్దాలు ధ్వంసం చేసి సుమారు ఐదు ఫోన్లు గుర్తుతెలియని దుండగులు చోరీ చేశారు. ఈ విషయం తెలుసుకున్న బాధితులు యాదగిరిగుట్ట పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన చేశారు. భక్తులు స్వామివారి దర్శనానికి వెళ్లేముందు కొండ కింద పుష్కరిణికి వెళ్లే దారిలో కారును పార్క్ చేశారు. అదే కారులో సుమారు 5 సెల్ఫోన్లు ఉంచి డోర్లు, అద్దాలు లాక్ చేశారు. వారు స్వామివారి దర్శనానికి వెళ్లి వచ్చి చూసేసరికి కారు అద్దాలు పగలగొట్టి ఉంది. కారు లోపల 5 సెల్ ఫోన్లు కనిపించలేదు దీంతో గుర్తుతెలియని దుండగులు కారు అద్దాలు పగలగొట్టి సెల్ ఫోన్లు చోరీ చేశారని వారు గ్రహించారు. ఈ విషయాన్ని కొండపైన పోలీసులకు అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం కొండ కింద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయితే కారును పుష్కరణికి వెళ్లే దారిలో పార్కింగ్ చేయగా పార్కింగ్ సిబ్బంది పార్కింగ్ రుసుమును కూడా వసూలు చేశారు. అయితే ఈ ఘటనలో పార్కింగ్ సిబ్బంది వైఫల్యం కూడా కనిపిస్తుందని విమర్శలు వస్తున్నాయి. పార్కింగ్ రుసుము వసూలు చేస్తూ కూడా వాహనాలకు పార్కింగ్ సిబ్బంది కాంట్రాక్టర్ రక్షణ కల్పించలేకపోతున్నారనే విషయం పై తీవ్రంగా చర్చ జరుగుతుంది.



# యాగమూర్తులకు హారతిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హోమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 40,31,493.

# హర్ష టొయోట కార్ షోరూం ప్రారంభం



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక తెలంగాణా హొటల్ వద్ద టోయట హర్ష కార్ ప్రవేట్ లిమిటెడ్ షోరూంని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిగా పాల్గున్ని షోరూం ను ప్రారంభించరు. ఈ సందర్బంగా మాట్లాడుతు భువనగిరి పట్టణంలొ టోయట లాంటి పెద్ద పెద్ద షోరూం లొ రావడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. టోయట కార్ ఉన్నా వారు ఎలాంటి సర్వీసింగ్ అయినా తరుచుగా హైదరాబాద్ వెళ్లే వారు ఇప్పుడు అలాంటి అవసరం లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమం షోరూం టికెఎం ఎఫ్ఆర్ అవతార్ సింగ్, ప్రశాంత్ సేల్స్ వి.పి.బాలకృష్ణ రెడ్డి, ఏజిఎం స్వామి, రాంబాబు సర్వీస్ మేనేజర్ సతీష్ అడ్మిన్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బాబు రావు, బిస్కోంట్ల సత్య నారాయణ, తాడూరి నర్సింహా, కృష్ణ యాదవ్, చిన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః సిపిఐ మండల కమిటీ సమావేశం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అధ్యక్షతన గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా కందుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా ధనరాజ్‌రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ కనకయ్య, శ్యామ్‌సన్, మనోజ్, ఆనంద్‌లను ఎన్నుకున్నారు. అనంతరం రాములు మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఎరువుల షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు, మండల ఏవో డి.మల్లేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ : విత్తనాల డీలర్లు తప్పకుండా విత్తన చట్టాలకు లోబడి అమ్మకాలు జరపాలని లేనియెడల ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తప్పవు అని భువనగిరి మండల వ్యవసాయ అధికారి డి.మల్లేష్ విత్తనాల సరఫరా షాపు నిర్వాహకులకు హెచ్చరించారు. మండలంలోని వివిధ విత్తనాల ఎరువుల షాపులను తనిఖీ లు నిర్వహించారు. విత్తనాల డీలర్లు తప్పకుండా విత్తన చట్టాలకు లోబడి అమ్మకాలు జరపాలని నిషేధిత విత్తనాలను గాని ఎరువులు పురుగుమందులు గాని అమ్మినట్లయితే విత్తన చట్టం ప్రకారం, ఎరువుల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, రైతులు రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను పురుగుమందులను అందుబాటులో ఉంచాలని, ఆయన ఆదేశాలు జారీ చేశారు. గురువారం మండలంలో వివిధ ప్రైవేటు, పిఎస్ఎస్ ద్వారా సరిపడా విత్తనాలు, ఎరువులు షాపులను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించి సరిపడా ఎరువులను, విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగిందని,పచ్చి రొట్టె విత్తనాలైనా జీలుగా, జనుము ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం భువనగిరి నందు 50 క్వింటాల్లో జీలుగా,ఐదు క్వింటాల జనుము 50% సబ్సిడీ మీద పంపిణీ చేయడం జరుగుతుందనారు.రైతులు తమ యొక్క ఆధార్, భూమి పట్టాదార్ పాసుబుక్ తీసుకొచ్చి సబ్సిడీ విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు.జిల్లా తనిఖీ అధికారులుగా ఏడిఏ నీలిమ,బీబీనగర్ వ్యవసాయ అధికారి పద్మ,తనిఖీ అధికారులుగా పర్యవేక్షిస్తూ ఉంటారని అన్నారు.

# ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి గురవయ్యగౌడ్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః సింగిల్ విండో డైరక్టర్‌గా, మాజీ కౌన్సిలర్‌గా పనిచేసిన యరగాని గురవయ్యగౌడ్ ప్రజలలో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి అని,అలాంటి వ్యక్తి మన నుంచి దూరం కావడం బాధాకరమని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో మాజీ కౌన్సిలర్ స్వర్గీయ గురవయ్యగౌడ్ సంతాప సభలో నాగన్నగౌడ్ పాల్గొని గురవయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్ రావు, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,చిట్యాల అమర్ నాథ్‌రెడ్డి, మేళ్లచెర్వు ముక్కంటి, వల్లపుదాసు కృష్ణగౌడ్, కుక్కడపు మహేష్‌గౌడ్,వల్లపుదాసు మహేష్, కందుల వెంకన్న, గుండు సామ్యేల్, కోలపూడి యోహాన్,వీరారెడ్డి, కొత్తూరు క్రాంతికుమార్,చిన్నం శ్రీనివాస్,బంటు సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, ఉద్దండు, నాగునాయక్ పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం 2వ వార్డు ఇంచార్జిగా బ్రహ్మాచారి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః జాతీయ బీసీ సంక్షేమ సంఘం మున్సిపాలిటి పరిధిలోని 2వ వార్డు ఇంచార్జిగా కొత్తూరి బ్రహ్మాచారిని నియమిస్తూ గురువారం ఆ



సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాళ శ్రీనివాసరావు బీసీ భవన్‌లో నియామక పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న అనేక కులాలు నేటికి అసెంబ్లీ, పార్లమెంట్‌లో అడుగుపెట్టలేదన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వివ రిస్తూ చైతన్య పరుస్తామన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,మండల అధ్యక్షుడు గడ్డం అంజియాదవ్,పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీపా, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహాచారి,కాల్వ వెంకటేశ్వర్లు, యుగంధరాచారి,శెట్టి శ్రీనివాస్,కోలపాటి వెంకటేశ్వర్లు,అన్నదానం గోపి,వట్టికూటి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్ధతిలో కులగణన సమాచారాన్ని సేకరించాలి



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః శాస్త్రీయ పద్ధతిలో కులగణన సమాచారాన్ని సేకరించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి సూచన చేశారు. గురువారం పట్టణంలోని బీసీ భవన్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భారతదేశంలో ప్రభుత్వ అంచనా ప్రకారం 3 వేల కులాలు, 2500 ఉప కులాలు ఉన్నాయన్నారు. సమాజంలో సామాజిక ఆర్థిక వెనుకబాటు తనాన్ని నిర్మూలించి అసమానతలు తగ్గించాలన్నా, దేశంలో కుల నిర్మూలన చేయాలన్న, వనరుల సమాన పంపిణీ కోసూం, పథకాల రూపకల్పనకు కులాల సమగ్ర సమాచారం అవసరమని ఆయన అన్నారు. జనాభా ప్రాతిపదిక ప్రజలకు విద్య,ఉద్యోగ, రాజకీయాల్లో ప్రాధాన్యత లభించాలంటే శాస్త్రీయ పద్ధతులలో కులగణన వివరాలు సేకరించి పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కులగణన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఆయన అన్నారు.కార్యక్రమంలో బీసీ నాయకులు చేగొండి మురళీయాదవ్, జ్వాల వెంకటేశ్వర్లు, చిలకరాజు శ్రీను,యల్లబోయిన సింహాద్రి, ఉల్లెందుల దుర్గయ్య పాల్గొన్నారు.

# మతరాజకీయాలు ఈ దేశానికి తగదు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః దేశంలో బిజెపి మత రాజకీయాలు చేస్తుందని దేశానికి ఇలాంటి రాజకీయాలు తగవని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు.గురువారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో పల్లె వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి మూడవసారి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని,మనువాద,కార్పోరేట్ విధానాలకు అనుకూలంగా పాలన సాగిస్తున్నారన్నారు. కార్పొరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా సిపిఎం నిరంతరం పోరాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో దుగ్గి బ్రహ్మం, షేక్ యాకూబ్, వట్టెపు సైదులు, పోసనబోయిన హుస్సేన్‌ర, బాలునాయక్, శీలం శ్రీను,యలక సోమయ్య,తుమ్మల సైదయ్య, అంబటి భిక్షం,తుమ్మకొమ్మ యోనా,రేపాకుల మురళి, తురక వీరయ్య, చిన్నం వీరమల్లు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, యానాల సుశీల, జుట్టుకొండ కలమ్మ, మీసాల వీరబాబు,బోయిళ్ల అర్జున్,ఖాసీం,సైదా పాల్గొన్నారు.



# కాబోయే వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి పాండన్న



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం, హాలియ మున్సిపాలిటీ వాస్తవ్యులు అయినటువంటి బాలాజీ రైస్ మిల్ ఇండస్ట్రీస్ అధినేత చిట్టిప్రోలు కరుణసాగర్–శ్రీదేవి ఆహ్వానం మేరకు నిశ్చితార్థ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరై కాబోయే వధూవరులు శ్రీ లేఖ–షణ్ముఖ మురళిలను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న తదనంతరం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగా రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, వజ్రతేజ రైస్ మిల్ అధినేత చిట్టిప్రోలు యాదగిరి, వరుడు తండ్రి రామ సుబ్బారావు ,బుసిరెడ్డి మట్టా రెడ్డి,షేక్ ముస్తాఫ,షేక్ అబ్దుల్ కరీం,గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,ఇస్రం లింగస్వామి మరియు వధూవరుల బంధువులు పాల్గొన్నారు.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు.

సూర్య

30-05-2025 శుక్రవారం

# రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి

### - డిప్యూటీ సీఈవో శిరీష






మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం మండల కేంద్రంలో ప్రత్యేక అధికారి డిప్యూటీ సీఈవో శిరీష, మునగాల ఎంపీడీవో రమేష్ దీన దయాల్, మునగాల మండల వ్యవసాయ అధికారి బి.రాజు తోపాటు మునగాలలోని విత్తన దుకాణాలనులోని విత్తనాలను గురువారం పరిశీలించి మండలంలోని రైతులందరికీ నాణ్యమైన విత్తనాల అమ్మాలని, సమయానికి అనుగుణంగా విత్తన కొరత రాకుండా విత్తనాలను అందుబాటులో ఉంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలను వాటి ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ రేటుకు అమ్మకూడదని తెలియజేశారు. లైసెన్స్ కలిగిన డీలర్ వద్ద నుంచి, బిల్ తీసుకొని మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని తెలియజేశారు. పక్క రాష్ట్రాల నుంచి విత్తనాలు తీసుకొవద్దు అని, నకిలీ విత్తనాలు, లూజు విత్తనాలు అమ్మే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులను సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, చలసాని ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కట్టెబోయిన అనిల్ కుమార్

హాలియా, మేజర్‌న్యూస్ : పెద్దవూర రాఘవేంద్ర ఫంక్షన్ హాల్ నందు పెద్దవూర మండలం బసిరెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు కట్టెబోయిన వెంకటయ్య -పద్మజల కూమారుడు చి"విశాల్ -స్వర్ణ కుమారిల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎ.కె.ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ లిఈ కార్యక్రమం లో బసిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ తుడుం అంజి, కోట అంజి యాదవ్,గౌర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనివాస్ యాదవ్, ఇసురాజు సైదులు యాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, గుడారి రామకృష్ణ యాదవ్,జానపాటి లక్ష్మణ్,కట్టెబోయిన సత్యనారాయణ, కట్టెబోయిన పరమేష్,పోలే వెంంకట్ యాదవ్, మన్నెం కోటి,గంగుల అంజి యాదవ్, మేకల శివ యాదవ్, లింగస్వామి యాదవ్, సాయిరాజ్ గ్రామ పెద్దలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్య కార్యకర్తలతో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖా-ముఖి సమావేశం

### ప్రభుత్వ పథకాలను సోషల్ మీడియా ద్వారా కార్యకర్తలు ప్రజలలోకి తీసుకెళ్లాలి





చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలోని ముఖ్య కార్యకర్తల సమావేశంలో దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి, గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ ఇప్పటికే మీకు హామీ ఇచ్చిన కార్యక్రమాలు దాదాపుగా పూర్తి చేయడం జరిగింది. ఇంకా మిగిలి ఉన్న మీ గ్రామాభివృద్ధి కార్యక్రమాలు కూడా నా దృష్టికి తీసుకురావాలని, ఆ పనులను కూడా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. "తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నిర్ణయాలు, పథకాలు సోషల్ మీడియా ద్వారా ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత మీది - అర్హులైన కార్యకర్తలని ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దే బాధ్యత నాదన్నారు. "భోజనం అనంతరం చింతపల్లి మండలంలోని ఎంపీటీసీ పరిధిలోని ప్రతి కార్యకర్తతోని మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా, పార్టీలకు అతీతంగా పని చేసి మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రతి కార్యకర్తకు, ప్రజలం దరికీ అందు బాటులో ఉండి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, తాజా, మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు త్వరలో శిక్షణ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పిహెచ్సి పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు త్వరలో వారికి వారు నిర్వహిస్తున్న విధుల పట్ల తగిన విధంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను ప్రధానం చేసేందుకు ఉన్నతాధికారులు చేస్తున్నారు. ఈ మేరకు గురువారం సెంట్రల్ టీం ఒకటి యాదగిరిగుట్ట పిహెచ్సిని సందర్శించింది యాదగి రిగుట్ట పిహెచ్సి పరిధిలో ఎంతమంది ఆశా వర్కర్లు ఉన్నారు. వారికున్న అర్హతలు, అనుభవం ఏమిటి వారు ఎన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. అనే అంశాలపై వారు ఆరా తీశారు. వారి యొక్క అర్హత వివరాలను నమోదు చేసుకున్నారు. వీరం దరికీ త్వరలో మళ్లీ ఒక ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి విధుల నిర్వహణపై శిక్షణ ఇచ్చి పరీక్షలు నిర్వహించనున్నట్లు పిహెచ్సి అధికారులు తెలిపారు. ఆ తరువాత వారు కనబరిచిన ప్రతిభ ఆధారంగా పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారికి సర్టిఫికెట్లను ప్రధానం చేసి ఆశా వర్కర్లుగా కొనసాగనిచ్చానున్నారని పిహెచ్సి వైద్యాధికారులు తెలిపారు.



# బాధ్యులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు

### గుట్ట దేవస్థానం ఇఒ ఎస్.వెంకట్రావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో గతంలో ఎన్నడూ జరిగినటువంటి సంఘటన జరగడం బాధాకరమని చింతపండు దొంగతనం కేసులో ఎంతటి వారు ఉన్నా వదిలిపెట్టేది లేదని వారిపై కఠిన చర్యలు ఉంటాయని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఈవో ఎస్.వెంకట్రావు తెలిపారు. గురువారం ఆయన కొండపైన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొండపైన చింతపండు బస్తాలు చోరీకి గురైన సంఘటనలో ఇద్దరు సురక్ష ఉద్యోగులు ఉండటం బాధాకరమని వారిపైనే కాకుండా వారి వెనుక ఉన్న వారి పైన కూడా కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ అంశాన్ని ఇప్పటికే తాను హైదరాబాదులో రాష్ట్రస్థాయి ఉన్నతాధి -రుల దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపేం దుకు తక్షణమే ఐదుగురు అధికారులతో కూడిన ఫైమన్ కమిటీని వేస్తున్నామని ప్రకటించారు. ఈ కమిటీ లోతైన విచారణ చేసి ఇటువంటి దొంగతనాలు ఇప్పుడే జరిగిందా గతంలో కూడా జరిగాయా అనే అంశంపై లోతైన విచారణ జరిపి నివేదిక అందిస్తుందని తెలిపారు. ఆ నివేదిక ప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా ఒకే సెక్షన్‌లో సంవత్సరాల్లో తరబడి పనిచేస్తున్న వారి వివరాలు తెప్పించుకుంటున్నామని వాటిపైన విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. స్థానిక పోలీసులు, కొండపైన ఎస్పీఎఫ్ పోలీసులు సమర్థవంతంగా వ్యవహరించి చింతపండు దొంగతనం చేస్తున్న వారిని పట్టుకున్నారని అన్నారు. ఇకముందు కూడా ఆలయ భద్రత విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. అవసరమైతే మరింతమంది పోలీసు సిబ్బం దిని తీసుకుంటామని తెలిపారు. కొండపైన, కొండ కింద దేవస్థానానికి సంబంధిం చినటువంటి ఏ శాఖలోనైనా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. భద్రతా వైఫల్యం ఉంటే దానిపై విచారణ జరిపి పూర్తిస్థాయిలో కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. ఇకముందు ఇలాంటి చర్యలు దేవస్థానంలో జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అంశంపై అన్ని శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించామని ఎక్కడ ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి పూర్తిస్థాయిలో దృష్టి పెట్టామని తెలిపారు. ఇప్పటికే ఈ కేసులో సంబంధిత సెక్షన్ అధికారులకు కూడా మెమోలు జారీ చేశామని అన్నారు. అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి సాధ్యమైనంత త్వరలో తగు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

# వట్టిమర్తిలో ఎల్లమ్మ బోనాల సంబరాలు

### - బోనమెత్తిన ప్రియదర్శిని మేడి

చిట్యాల, మేజర్‌న్యూస్ : మండలంలోని వట్టిమర్తి గ్రామంలో ఎల్లమ్మ పండుగ ను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ బోనాల సమర్పించి సంబరా లు చేసుకున్నారు. ఈ బోనాల పండుగ సందర్భంగా రీషారియా ఫౌండేషన్ మేనే జింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి గ్రామ ప్రజలతో కలిసి బోనమెత్తి గ్రామంలోని ఆడపడుచులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ఆడపడుచులందరూ, ప్రజలు, కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించామని అన్నారు.

